పొలాల నీరు రోడ్లపైకి..

- గుంతలమయంగా రహదారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- చోద్యం చూస్తున్న అధికారులు

కనగల్ : పంట పొలాల నీటిని కొందరు రైతులు బీటీ రోడ్లపైకి వదులుతున్నారు. దీంతో బీటీ రోడ్లు గుంతల మాయమై వేసిన కొన్నాళ్లకే అధ్వానంగా తయారవుతున్నాయి. ముఖ్యంగా మండల పరిధిలోని పగిడిమర్రి, దోరేపల్లి, జి చెన్నారం గ్రామ రైతులు ప్రధాన రహదారి మీదకు వృథాగా వదులుతున్నారు. దీంతో రోడ్లు గుంతలమయం అవుతున్నాయి.

నిత్యం వందలాది వాహనాలు...

నిత్యం దేవరకొండ ప్రధాన రహదారి నుంచి జి చెన్నారం, దోరేపల్లి, పగిడిమర్రి, శాబ్దుల్లాపురం, రేగట్టే కురంపల్లి గ్రామాల మీదుగా చండూరుకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. బీటీ రోడ్డుకు ఆనుకొని సాగుచేస్తున్న రైతులు కనీస బాధ్యత లేకుండా, ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోకుండా వృథా నీటిని రోడ్ల మీదకు వదులుతున్నారు.

అధ్వానంగా బీటీ రోడ్లు..

పంట పొలాల వృథా నీరు రోడ్లపైకి రావడంతో వేసి కొన్నాళ్లకే బీటీ రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. వృథా నీటితో రోడ్లు అధ్వానంగా అవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. దీంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతూ నరకం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్లపైకి పంట పొలాలు నీరు వృథా కాకుండా చూసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. అక్కడక్కడ నీటి కోతకు గురైన ప్రాంతంలో రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతున్నారు.


పగిడిమర్రి - శాబ్దుల్లాపురం రోడ్డుపై ప్రవహిస్తున్న పొలాల నీరు


దోరెపల్లి-జి చెన్నారం మధ్యలో..

ఇబ్బందులు పడుతున్నాం



బీటీ రోడ్డుకు ఆనుకొని సాగుచేస్తున్న కొందరు రైతులు పొలాల నీటిని ప్రధాన రహదారిపైకి వదులుతున్నారు. దీంతో రోడ్లు నీటి ఎద్దడికి కోతకు గురై గుంతల మయంగా మారుతున్నాయి. వేసినా కొన్నాళ్లకే రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా వృథా నీటిని అరికట్టి రోడ్ల పైకి నీరు రాకుండా చూసుకోవాలి.

– కారింగు నాగయ్యగౌడ్ శాబ్దుల్లాపురం

ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ : రంజాన్ మాస వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి అన్నారు. నల్లగొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పట్టణ శాంతి కమిటీ సభ్యులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింలు రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమావేశాలు, సామూహిక ప్రార్థనలు ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ముందుగా పోలీసులకు తెలపాలన్నారు. ప్రార్థనల సమయంలో వాహనాలను రోడ్లపై నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి తెలపాలన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ పోలీసులకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని, పోలీసుల సూచనలను తప్పకుండా పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సీఐ రాజు, ఎస్ఐలు శంకర్, సందీప్ రెడ్డి, సైదులు, పోలీసులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ : వేసవిలో జిల్లాలో తాగునీరు, విద్యుత్ పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఇరిగేషన్ అంశాలపై శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లో ఆమె సంబంధిత శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమస్యాత్మక గ్రామాలను, మున్సిపల్ పట్టణ వార్డులను గుర్తించి తాగునీటికి సమస్య ఏర్పడితే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులు ప్రణాళికను రూపొందించాలన్నారు. మార్చి 30 వరకు నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీటిని ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీపీఓ వెంకయ్య, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

ఒడిశాలో బాలిశెట్టిగూడెం వాసి మృతి

- కల్లుగీసేందుకు వలస
- గుండెపోటుతో మృతి


కుంభం లింగయ్య (ఫైల్)

శాలిగౌరారం : మండలంలోని బాలిశెట్టిగూడెంకు చెందిన కల్లుగీత కార్మికుడు కుంభం లింగయ్య(51) ఆర్థిక ఇబ్బందులతో ఒడిశా రాష్ట్రానికి వలసవెళ్లి అక్కడ మనోవేధనతో గుండె పోటుకు గురై మృతిచెందాడు. అందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆ గ్రామానికి చెందిన లింగయ్య (51)కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. గ్రామంలో ఉన్న మూడెకరాల సొంత భూమితో పాటు మరో ఐదెకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని దశాబ్ద కాలంపాటు సాగు చేశారు. ఈక్రమంలో గ్రామంలో ఇంటి నిర్మాణం చేపట్టాడు. కాలం కలిసిరాక పంటల సాగులో నష్టాలు వచ్చి అప్పులపాలయ్యాడు. అప్పుల బాధను తట్టుకోలేక ఉన్న మూడెకరాల వ్యవసాయ భూమిని అమ్మి అప్పులు తీర్చాడు. ఇంకా కొన్ని అప్పులు ఉండటంతో కొన్నేళ్లుగా కల్లుగీసేందుకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి వలసవెళ్లి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అక్కడ జీవనోపాధి తగ్గడంతో గత రెండేళ్లుగా ఒడిశా రాష్ట్రంలోని కడియార్ జిల్లా నవపడ బ్లాక్, టిక్కర్‌పార గ్రామానికి వలస వెళ్లాడు. ఈ క్రమంలో ఈ సంవత్సరం కూడా అదే గ్రామానికి భార్య, చిన్న కుమారుడితో కలిసి గత మూడు నెలల క్రితం వలస వెళ్లాడు. ఎంత కష్టపడినా ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోకపోవడంతో నిత్యం మనోవేధనకు గురవుతున్నట్లు కుటింబీకులు తెలిపారు. ఈక్రమంలో రోజువారిమాదిరిగా గురువారం కల్లుగీసి రాత్రి ఇంటికి వచ్చిన ఆయన ఆర్థిక సమస్యలు, అప్పుల బాధలపై కుటింబీకులతో చర్చించారు. అనంతరం భోజనం చేసి నిద్రకు ఉపక్రమించిన తర్వాతా గుండెపోటుకు గురికావడంతో గమనించిన కుటింబీకులు అక్కడి స్థానికుల సాయంతో వైద్యం కోసం సమీప పట్టణానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుండగానే మృతిచెందినట్లు బాధిత కుటింబీకులు తెలిపారు. స్థానికుల సహకారంతో లింగయ్య మృతదేహాన్ని అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత లింగయ్య మృతదేహం బాలిశెట్టిగూడెంకు చేరుకోనుందని, శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బాధిత కుటింబీకులు, బంధువులు తెలిపారు.

విద్యార్థుల నమోదు పెంచాలి


మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

నల్లగొండ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు కృషి చేయాలని డీఈఓ భిక్షపతి అన్నారు. డీఎస్సీ 2024 ద్వారా నియామకమైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు శుక్రవారం నల్లగొండలోని డైట్ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాల విద్యార్థులు తరగతి, సబ్జెక్టుల వారిగా అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యాబోధన ఆంగ్లంలో సమర్థవంతంగా చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు పీరియడ్ ప్రణాళికలు తయారు చేసుకుని వర్కుబుక్‌లను, పాఠ్యపుస్తకాలు సమర్థంగా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.రామచంద్రయ్య, చందునాయక్, యసుఫుద్దీన్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలే ఎజెండాగా

చండూరు(గట్టుప్పల్) : ఆనాటి తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ ముందుకు సాగుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గం స్థాయి యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నియోజకవర్గం నూతన కమిటీ ప్రకటించారు. నియోజకవర్గ యూనియన్ అధ్యక్షుడిగా బొడ్డు సతీష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శిగా కోడి రాములును నియమించారు. గట్టుప్పల్ యూనియన్ అధ్యక్షుడిగా వర్కాల అశోక్, మునుగోడు మండల అధ్యక్షుడిగా జీడిమడ్ల బాబు, ప్రధాన కార్యదర్శిగా శంకర్‌ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ మెంబర్ అవ్వారు భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి కాంత్ , నాయకులు గాలయ్య, గురుపాదం ఉన్నారు.

వెంకటయ్య సేవలు అభినందనీయం


వెంకటయ్య దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్

నల్లగొండ : డ్రైవర్ గా సేవలందించి ప్రభుత్వ ఉద్యోగం నుండి విరమణ పొందిన డ్రైవర్ వెంకటయ్య సేవలు అభినందనీయమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ కారు డ్రైవర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన వెంకటయ్య సన్మాన కార్యక్రమానికి శుక్రవారం రాత్రి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కలెక్టర్ వెంకటయ్య దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, అధికారులు రాజకుమార్, వెంకటేశ్వర్లు, మోతీలాల్, ప్రసాద్ రాజు, శీను పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మర్రిగూడ : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకోని ప్రజలు ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని క్వాలిటి కంట్రోల్ ఈఈ బి.యాదయ్య అన్నారు. మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో శుక్రవారం నీటి సరఫరాను పర్యవేక్షించారు. అనంతరం సరఫరా రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గ్రామాల్లో నీటి సరఫరా వినియోగంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ట్యాంక్‌ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట ఏఈఈ పి.నాగార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు.

మేరు కులస్తులకు యూనిఫాం ఆర్డర్లు ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : మేరు కులస్తులకు ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల యూనిఫామ్‌ను కుట్టడానికి ఆర్డర్లు ఇవ్వాలని టైలరింగ్ సెంటర్లకు ఉచిత కరెంట్‌ను ఇవ్వాలని మేరు సంఘం పట్టణ అధ్యక్షుడు రాంప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టైలర్స్‌డే సందర్భంగా పట్టణ మేరు సంఘం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను మేరు కులస్తులకే ఇవ్వాలని కుల వృత్తిని నిర్వహిస్తున్న వారికి 10 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహా, టంగుటూరి సుధాకర్, మునగాల శంకర్, పానగంటి యాదగిరి , కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బునగిరి సురేందర్, కొప్పుమోహన్, మాడిసెట్టిరామస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : పట్టణంలోని సెట్విన్ శిక్షణా కేంద్రంలో టైలర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఫ్యాషన్ డిజైన్ ఫ్యాకల్టీ కె. ఆశారెడ్డి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ ఎం.సరిత, కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

నకిరేకల్ : మేరు సంఘం, టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను శుక్రవారం వేర్వేరుగా నిర్వహించారు. స్థానిక మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టైలర్స్ జెండాను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ప్రపంచంలో ఎన్నో కుల వృత్తులు ఉన్నా మానవుని శరీర, మాన రక్షణ కల్పించే అతి ముఖ్యమైన కుల వృత్తి మేరు కుల వృత్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వాడపల్లి రమేష్, మండల అధ్యక్షుడు ఎద్దు వెంకన్న, సంఘ నాయకులు భువనగిరి శివరాజు, గుంటి లక్ష్మయ్య, వాడపల్లి సంధ్య, బడుగు రవి, గంజి కల్పన పాల్గొన్నారు.


నకిరేకల్ : మేరు సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

చెర్వుగట్టులో వైభవంగా లక్ష పుష్పార్చన

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టులో శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం లక్ష పుష్పార్చణ నిర్వహించారు. అలాగే రాత్రి అమవాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమావాస్య రాత్రి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ, సతీష్‌శర్మ, సురేష్ శర్మ, శ్రీకాంత్ శర్మ వివిధ అర్చకులు లక్ష పుష్పార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈఓ నవీన్‌కుమార్, పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దేవాలయ శాఖ సిబ్బంది, పోలీసులు చర్యలు తీసుకున్నారు.


లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


శాలిగౌరారం : ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న స్నేహితులు

శాలిగౌరారం : మండలంలోని శాలిలింగోటంలో ఇటీవల మృతిచెందిన మాగి నాగరాజు కుటుంబానికి శాలిగౌరారం జెడ్పీ ఉన్నత పాఠశాల 2004-05 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన మృతుడి స్నేహితులు రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం నాగరాజు కుమార్తెకు రూ.50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ నాగరాజు కుటుంబానిక తామంతా అండగా ఉంటూ ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, యాదగిరి, సతీష్, అయోగ్య, మల్లయ్య, శంకర్ పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని కాసనగోడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన గోళ్ల నర్సింహ్మ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్ శుక్రవారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం నర్సింహ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ మాజీ చైర్మన్ చల్ల క్రిష్ణారెడ్డి, నాయకులు చెరుకు వెంకటాద్రి, మాచర్ల చంద్రయ్య, చెరుకు రోషయ్య, శంకరయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వంచారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా విధులు నిర్వహించి అలరించారు. మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ఆ పాఠశాల హెచ్‌ఎం నకిరేకంటి శ్రీధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.భవాని, ఎస్.మంజుల, బి.తిమ్మయ్య, ఎం.శిరీష, పి.అఖీల పాల్గొన్నారు.

సైన్స్‌తోనే దేశం అభివృద్ధి

నల్లగొండ : నల్లగొండలోని సాగర్ ఎక్స్ రోడ్డులోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫేర్‌లో భాగంగా హిమోడయాలసిస్ కార్బన్ ప్యూరిఫికేషన్, ప్రాజెక్టర్, హైడ్రాలిక్ బ్రిడ్జి, రెయిన్ హార్వెస్టింగ్, ఫార్మేషన్ ఆఫ్‌డే అండ్ నైట్, హార్టు కిడ్నీ లంగ్స్ వర్కింగ్ మోడల్ నమూనాలు ప్రదర్శించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సీహెచ్. యాదయ్య, యాస శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం త్రిమూర్తి, కె. నాగేశ్వర్‌రావు, పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్రవంతి స్కూల్‌లో..

నల్లగొండ : నల్లగొండలోని గాంధీనగర్‌లోని స్రవంతి స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్‌లో భాగంగా రెయిన్ హార్వెస్టింగ్, ఫార్మేషన్ ఆఫ్ డే అండ్ నైట్ ప్రదర్శనలు అందరిని అలరించాయి. సందర్భంగా సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనికాంత్, ప్రిన్సిపాల్ వెంకట రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓక్ ట్రీ పాఠశాలలో..

రామగిరి(నల్లగొండ): స్థానిక నల్లగొండ పట్టణంలోని ఓక్ ట్రీ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ గింజల నరేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు సహకారం అందించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మంగారెడ్డి, ఉన్నారు.

శాలిగౌరారం : మండలంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థు తయారు చేసిన ప్రయోగాత్మక చార్టులు, ఉపకరణాలను ఎస్ఐ సైదులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పరమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ : సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయురాలు

చిట్యాల : మండలంలోని చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల్లోని జెడ్పీహెచ్ఎస్‌లలో, ఆరెగూడెం యూపీఎస్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో భారతీయ శాస్త్రవేత్త సివి.రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అ ంతరం పాఠశాలల విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల హెచ్ఎం గోగికార్. మాధవి, వెంకట్‌రెడ్డి, రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన ఉండాలి

కేతేపల్లి : విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సైన్స్‌పై అవగాహన పెంపొందించుకుని మూఢ నమ్మకాలను దూరంగా ఉండాలని కేతేపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ఓలేటి రాధాక్రిష్ణమాచార్యులు అన్నారు. జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కొత్తపేట జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, సైదులు, శంకరయ్య, శ్రీలత, సమీనభేగం ఉన్నారు.

తిప్పర్తి : జాతీయ సైన్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుమారు 150మంది విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాధికారి నర్సింహ్మానాయక్ ప్రారంభించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సదానందం, జ్యోతి, భిక్షపతి, దామోదర్‌రెడ్డి, పద్మలత, హెమిమా, మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ మండలం, పట్టణంలోని వివిధ ప్రభుత్వ ,ప్రవేటు పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. తాటికల్ జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ డేలో ఎంఈఓ మేకల నాగయ్య పాల్గొని మాట్లాడారు. విజ్ఞాన శాస్త్రంతోనే మానవ వికాసం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్రా వెంకట్‌రెడ్డి, పండుగ తిరుమలయ్య, వెంకన్న, హరీశ్, కోటయ్య, జానయ్య నోముల జెడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం చలమ్రాజు, ఉపాధ్యాయులు ముసుగు కవితా, తండు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొని సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కష్టయ్య, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


నల్లగొండ ఎస్పీఆర్ స్కూల్‌లో..


నల్లగొండ : ప్రదర్శనలను పరిశీలిస్తున్న స్రవంతి స్కూల్ కరస్పాండెంట్ రజనీకాంత్


శాలిగౌరారం : గీతాంజలి ఉన్నత పాఠశాలలో..


చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో..

క్లుప్తంగా

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి గ్రామంలోని ఎస్వీకే ఫంక్షన్‌హాల్‌లో శనివారం హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని శంకర్ కంటి ఆస్పత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేలంటి రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన తండ్రి నేలంటి కోటయ్య జ్ఞాపకార్థంగా ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జి యడవల్లితో పాటు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజలు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్యశిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు జిరాక్స్‌ను తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జ్ఞానపీఠంతో ఆలయానికి సంబంధం లేదు

నార్కట్‌పల్లి : దేవస్థానంలో పనిచేస్తున్న మత పరమైన, వివిధ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి జ్ఞాన పీఠంతో ఎలాంటి సంబంధం లేదని చెరువుగట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి నవీన్‌కుమార్ తెలిపారు. చెరువుగట్టు దేవాలయ ప్రధాన అర్చకుడు రామలింగేశ్వర శర్మ సోమేశ్వర జ్ఞానపీఠం తన అన్న జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసుకున్నారు తప్ప చెరువుగట్టు ఆలయంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. దేవాలయంలో నిర్వహించే కార్యక్రమాలకు అర్చకులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. దేవాలయంలో నిర్ణయించే పూజ కార్యక్రమాలకు అర్చకులు తప్పని సరిగా సమయ పాలనను పాటించాలని సూచించారు.

టాలెంట్ టెస్ట్ కరపత్రాల ఆవిష్కరణ

నకిరేకల్ : టాలెంట్ టెస్టులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న జిల్లా స్థాయి టాలెంట టెస్ట్ ప్రచార కరపత్రాలను శుక్రవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముస్రు రవీందర్, ఉపాధ్యాయులు సత్యవతి, రవీందర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆర్థిక నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నకిరేకల్ : ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నేరాలు, మోసాలపై అప్రమత్తంగా ఉండాలని రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాదిని లింగయ్య సూచించారు. స్థానిక రిటైర్డు ఉద్యోగుల సంఘం భవన ఆవరణలో శుక్రవారం ఆర్థిక నేరాలపై అవగాన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కౌన్సిలర్‌లు పెరిక ప్రవీణ్‌కుమార్, ఎం.మహేష్‌కుమార్‌లు పెన్షన్ దారులకు జరుగుతున్న ఆర్థిక నేరాల మోసాల నుంచి ఏవిధంగా తప్పించుకోవాలో తదితర వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం అధ్యక్షుడు వంటల రామలింగయ్య, కార్యదర్శి కందుల సోమయ్య, ప్రతినిధులు వీరమల్ల రవీందర్, పోతుల వెంకటనారయణ, చిక్కు రవీందర్, భిక్షంరెడ్డి, పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలు మార్చి 1న నల్లగొండలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆ మహాసభల కరపత్రాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, కె.ఎస్.రెడ్డి, విశ్వనాథుల లెనిన్, సకినాల అంజయ్య, గుండె రవి, యాదయ్య, నర్సింహా, మురళి, పాల్గొన్నారు.

జాతర పోస్టర్ విడుదల

చండూరు : స్థానిక మార్కేండేయ స్వామి జాతర ప్రచార పోస్టర్లను శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ రావిరాల నగేశ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. మార్చి 4నుంచి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, గుంటి వెంకటేశం, గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, వెంకటేశం, అంజయ్య, నగేష్ (బోర్ వెల్స్), వెంకన్న, శ్రీనివాసులు, వెంకటేశం, వెంకటేశం, పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

మర్రిగూడ : మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని ఆలయ పూజారి లోక వెంకటశర్మ సమక్షంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాస నీలిమాచంద్రశేఖర్, కర్నాటి రాజమణి రామయ్య దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానుగోటి అంజన్‌రావు, మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, మాజీ ఎంపీపీ వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.